

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు

- గిడుగు వెంకట రామమూర్తి


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 59 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (12-9-2021) | పేజీలు : 6

janaswaramNEWS / 9642067900


## ప్రజల పన్నులు ఏమవుతున్నాయి..?

# అప్పులతోనే అభివృద్ధా..?

**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యలకు జనసేన నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి కౌంటర్**



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** జనసేన పార్టీ నెల్లూరు సిటీ కార్యాలయంలో నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. రాష్ట్రంలో అధ్వాన్నంగా తయారైన రోడ్ల పరిస్థితిపై నిన్న మీడియాకి వివరాలు తెలుపుతూ రాష్ట్ర పంచాయితీరాజ్, మైనింగ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి శంకర్ నారాయణలు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలపై తనదైన శైలిలో ఖండించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు వారి స్ఫూర్తితో జనసైనికులు మూడురోజుల పాటు రాష్ట్రంలో దెబ్బ తిన్న రోడ్లను సోషల్ మీడియాలో చూపే డిజిటల్ క్యాంపైన్ చేశారన్నారు. ఈ పోరాటంతో ప్రభుత్వంలో ఇప్పటికైనా చలనం ఏర్పడినందుకు సంతోషమన్నారు. ఇకపోతే ఈరోజు రాష్ట్రంలో ఎక్కడ ఇసుక ఉన్నా, కంకర ఉన్నా, గ్రావెల్ ఉన్నా, ఆఖరికి బంకమట్టి ఉన్నా, ఏ ఖనిజమైనా మాయమైపోయి పక్కరాష్ట్రాలకు అక్రమ మార్గాల్లో వెళ్తుందంటే వాటిన్నంటిని వెనుక ఉండే మాఫియా డాన్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని అన్నారు. నెల్లూరులో మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సగం పెన్నా నదిని తవ్వేసి 100 కోట్ల రూపాయలపైన అక్రమాలు చేసారని,

మిగతా 2లో...

## కరెంటు షాకులొద్దు జగన్ సారూ ..

**నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్**



**నెల్లూరు, (జనస్వరం) :** పెరిగిన కరెంటు ఛార్జీలు మరియు ట్రూ అప్ ఛార్జీలు పేరిట అదనంగా వసూలు చేసిన, చేస్తున్న ఛార్జీల గురించి వ్యతిరేకిస్తూ నెల్లూరు జిల్లా జనసేన పార్టీ తరఫున విద్యుత్ కార్యాలయములో ఎస్.ఈ (ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్)కి వినతి పత్రం జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ సమర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సామాన్యులకు కరెంట్ బిల్ కట్టడమే కష్టంగా ఉన్న కాలంలో, నాలుగు సంవత్సరాల ముందు వాడిన కరెంటు యూనిట్లను లెక్కగట్టి ట్రూ అప్ ఛార్జీల పేరిట ప్రతీ యూనిట్ పై ఒక రూపాయి ఇరవై మూడు పైసలు అదనంగా వసూలు చేయడం అమానుషమని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల జగన్ పాలనలో, నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచాడు.

మిగతా 2లో...


ప్రజలందరూ ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలి 2లో

వినాయక విగ్రహ ఏర్పాట్లకు అనుమతి ఇవ్వాలి 3లో

హాజీరాకు న్యాయం చేయని దిశ చట్టం ఎందుకు? 4లో

కోవిడ్ నిబంధనలు జనసేన నాయకులకు వర్తిస్తుందా..? 5లో


## వెంకటగిరి రైతులకు అండగా నెల్లూరు జనసేన నాయకులు



**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండలం కలిచేడు గ్రామంలోని 11 వందల ఎకరాలు 150 రైతులకు సంబంధించిన అడంగల్ 1బి భూములను పునరుద్ధరించి పీఎం కిసాన్ రైతు భరోసా సహాయం కొరకు సాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయాన్ని సహాయార్థం సందర్శించారు. జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల

మిగతా 2లో...

## చవితిపై ఆంక్షలు సరికాదు

**రాజంపేట జనసేన నాయకులు బాల సాయి కృష్ణ**



**రాజంపేట, (జనస్వరం) :** వినాయక చవితి వేడుకలపై ప్రభుత్వ ఆంక్షల ను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాలకు మద్దతుగా రాజంపేట జనసేన పార్టీ తరఫున సబ్ కలెక్టర్‌కి స్పందన కార్యక్రమంలో డిఎస్‌పికి ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం జరగకుండా ప్రజాస్వామ్య హక్కులను కాపాడే విధంగా కరోనా నిబంధనలను పాటిస్తూ వేడుకలు జరుపుకోవడానికి సహకరించాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. కరోనా కారణంగా సాధ్యాసాధ్యాలను

మిగతా 2లో...

## మానసికంగా వేదనకు గురి చేస్తున్నారు

**జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యుడు యుగంధర్ పొన్నాల**



కార్వేటినగరం, (జనస్వరం) : కార్వేటినగరం మండలం ఆర్‌కె వివి పేట పంచాయతీ పరిధిలో ఉన్న రాజుల కండ్రిగ గ్రామంలో అన్నామలై గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో పూరి గుడిసె వేసుకుని ఉంటే దానిని వెంటనే తీసేయాలని రెవెన్యూ అధికారులు, వైసీపీ నాయకులు చెబుతున్నారని,

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## కరెంటు షాకులొద్దు జగన్ సారూ ..

అదీ చాలదన్నట్టు ఫిక్స్‌డ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జిలు, విద్యుత్ సుంకంతో పాటు ఇప్పుడు కొత్తగా ఈ ట్రూ అప్ ఛార్జీల పేరుతో భారం అంతా సామాన్యులపై వేయడం కరెక్ట్ కాదన్నారు. నష్టాల్లో ఉన్న కరెంటు బోర్డు ను సవరించాలంటే ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు పెడితే సరిపోతుందని సామాన్యులపై ఈ భారాన్ని మోపడం మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## వెంకటగిరి రైతులకు అండగా నెల్లూరు జనసేన నాయకులు

వారి సమస్యలను జనసేన పార్టీ తరపున జాయింట్ కలెక్టర్‌కి తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత రెవెన్యూ అధికారికి ఫోన్ చేసి తక్షణమే చర్యలు తీసుకొని అర్హులకు అవసరమైన సర్దుబాట్లు చేయవలసిందిగా సూచించారు. అనంతరం కలిచేడు రైతులందరూ జనసేన పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పరిష్కారం కాని అడంగల్ 1బి భూముల వెంటనే పరిష్కరించాలని పీఎం కిసాన్ రైతు భరోసా పథకాలను వారికి కూడా అందించాలని జాయింట్ కలెక్టర్‌ని అడుగగా సానుకూలంగా స్పందించారు.

ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు కూడా రైతులతో తోడుండి స్థానిక సమస్యను పునరుద్ధరిస్తామని జనసేన పార్టీ తరపున తెలిపారు. ప్రజల సమస్య ఏదైనా జనసేన పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని రానున్న రోజు ల్లో జనసేన పార్టీకి పట్టం కట్టి ప్రజా సమస్యలు తీర్చే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ప్రజల సమస్య ఏదైనా జనసేన పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధా న కార్యదర్శి కిషోర్ గునుకుల అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వెంకటగిరి రైతులు తదితురులు పాల్గొన్నారు.

## చవితిపై ఆంక్షలు సరికాదు

పరీక్షించి తగిన విధంగా నిర్ణయం తీసుకుంటామని సబ్ కలెక్టర్ కేతన్ గార్గ్ జనసేన నాయకులకు చెప్పారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో జనసేన పార్టీ నాయకులు బాల సాయి కృష్ణ మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుండి స్వతంత్రం వచ్చినా వారి వారసులు ఇంకా రాచరిక పాలన పాలిస్తున్న విధంగా అన్యమత పండుగలకు, రాజకీయ సమావేశాలకు, సినిమా హాళ్ళకు, బ్రాందీ షాపులకు కరోనా నిబంధనలు పాటించక పోయినా అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం, హిందూ పండుగలకి మాత్రమే ఆంక్షలు విధించటం హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఉందని హిందువులు తప్పని సరిగా పండుగను జరుపుకుంటారు.

ఎలాంటి అవాంచనీయ సంఘటనలు , ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి తప్ప ఆం క్షలు విధించి ఇబ్బందులు ప్రభుత్వమే సృష్టించటం సరైంది కాద న్నారు. ప్రభుత్వాలు పక్షపాత ధోరణి వహించటం సమాజానికి మంచిది కాదు, ప్రభుత్వం పునః పరిశీలన చేసి కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఉత్సవ విగ్రహాలను పెట్టుకొని పూజలు నిర్వహించే విధంగా భక్తులకు చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినాయక చవితి కోసం వేలాదిమంది విగ్రహాలను కొనుగోలు చేయగా ఆఖరి నిమిషంలో అన్ని షాపులు తెరిచి ఉన్నా, నాయకుల వర్ధంతి వేడుకలు, ఊరేగింపులు, అన్యమత పండుగలకు వర్తించని కరోనా కేవలం హిందూ పండుగలకు మాత్రమే విధించడం ప్రభుత్వ కుట్రగా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉంది. ఈ దేశంలో రాజ్యాంగబద్ధంగా సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగ జరుపుకోవడం కోసం అనుమతి తీసుకోవలసిన పరిస్థితి అప్రజాస్వామికం. ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో కచ్చితంగా ప్రజలు తిరగబడతారు అని ప్రభుత్వానికి హితవు పలికారు. అంతేకాకుండా నియోజకవర్గ రోడ్ల దుస్థితి మీద వీడియోల రూపంలో సోషల్ మీడియాలో మీడియా ద్వారా ప్రభుత్వానికి అందజేసిన కూడా అధికార పార్టీ నాయకులు రోడ్లు అద్భుతంగా ఉన్నాయని కౌంటర్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని ప్రజలే న్యాయనిర్ణేతల అని జనసేన నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పలు హిందూ సంఘాలు రాజకీయ పార్టీ నాయకులు, జనసేన పార్టీ రాజంపేట నాయకులు బాల సాయి కృష్ణ, కోలాటం హరికృష్ణ, ముత్యాల చలపతి, నరహరి మందా, మహేష్ ఉమా శం కర్, గోవర్ధన ఆచారి, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పన్నులు ఏమవుతున్నాయి..?

# అప్పులతోనే అభివృద్ధా..?

(మొదటిపేజీ తరువాయి)

ఆ అక్రమాల వెనుక మంత్రి పెద్దిరెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. నెల్లూరు నగరంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన జాయింట్ కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సీఐ వేమా రెడ్డిల అక్రమ బదిలీలకు ఈ ఇసుక అక్రమాలే కారణమన్నారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ద్వారా, ఏబీ బ్యాంకు ద్వారా కొన్ని వందల కోట్ల రూపాయలు అప్పు చేశామని, ఇంకా ఆ బ్యాంకుల నుండి మిగులు నిధులు రావాల్సి ఉందని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారని అసలు ఈరోజు రాష్ట్రాన్ని బ్యాంకులు నమ్మి అప్పు ఇచ్చే పరిస్థితే లేదని ఎద్దేవా చేసారు. వర్షాలకు రోడ్లు కొట్టుకుపోయి గతుకులు ఏర్పడ్డాయని మంత్రి పెద్దిరెడ్డి సెలవిచ్చారని, ఒకసారి ఆయన గతాన్ని గుర్తుతెచ్చుకుని సీఎం జగన్ మోహన్ రెడ్డి రెండేళ్ళ క్రిందట పాదయాత్ర చేసే సమయంలో గుంతలు పడిన రోడ్లమీద చెంగు చెంగున గెంతిన తీరుని గమనించాలని, ఆరోజు తాము అధికారంలోకి ఇలా రోడ్లపై గెంతే పరిస్థితులు లేకుండా చేస్తామన్న వారే ఇప్పుడు రాష్ట్రంలో ఉండే ప్రజలందరి చేత గతుకుల రోడ్లలో గెంతులు వేయించే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు.

ఈ రెండేళ్ళల్లో రోడ్ల విషయంలో తాము సాధించిన ప్రగతి ఏంటో చెప్పకుండా అప్పుల గురించి ఘనంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి ఎవరో చెప్పుకోండి చూద్దాం? అని ప్రెస్ మీట్ మధ్యలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఒక ఫోటోని తీసుకుని ఈయనెవరో చెప్పుకోండి చూద్దాం అంటూ మీడియా వారిని అడిగారు.

ఒక్కరంటే ఒక్కరు కూడా ఆ ఫోటోలోని వ్యక్తి ఎవరో చెప్పలేక పోయారు.

దీంతో కేతంరెడ్డి ఆ ఫోటోని చూపిస్తూ మనం ప్రతిరోజూ రోడ్ల అధ్వాన్న పరిస్థితిని చూసి తిట్టుకుంటున్నాం కదా. ఆ రోడ్లకు, భవనాలకు సంబంధించిన రాష్ట్ర మంత్రి శంకర్ నారాయణ ఈయన అని తెల్పుతూ ఎద్దేవా చేసారు. ఇప్పటివరకు ఎక్కడున్నారో కూడా తెలియని మంత్రి శంకర్ నారాయణ కూడా జనసైనికుల పోరాటం దెబ్బకు మీడియా ముందుకు వచ్చారన్నారు.

ఈ మంత్రి గారైనా వాహనదారుల నుండి ఒక లక్ష రూపాయలకు పద్నాలుగున్నర వేల రూపాయలుగా వసూలు చేస్తున్న రోడ్డు పన్నుని ఎలా ఉపయోగిస్తున్నారో తెలుపుతారని ఆశిస్తే ఈయన కూడా NDB బ్యాంకు, రోడ్ల కార్పొరేషన్ నుండి అప్పులు గురించే చెప్పారని, దీంతో రాష్ట్రంలోని రోడ్లు బాగు అవ్వాలంటే తమకు అప్పులు చేయడం ఒక్కటే మార్గం తప్పించి మరోరకంగా పరిపాలన చేయలేమనే సంకేతం ఇచ్చినట్లు ఉందన్నారు. ఎన్ని మార్గాలైతే ఉన్నాయో అన్ని మార్గాల్లో ఈ ప్రభుత్వం అప్పు చేసేసి ఉందని, ఆఖరికి పొదుపు మహిళలు దాచుకునే డబ్బుని కూడా షూరిటీ పెట్టి అప్పు అడుగుతున్నారని, ఈ ప్రభుత్వాన్ని నమ్మి ఏ బ్యాంకు కూడా అప్పు ఇవ్వదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, సీఎం జగన్ చెప్పినట్లు వచ్చే వానకాలానికి రోడ్లు బాగయ్యేపనైతే ప్రణాళికలు మాత్రమే కాదు, ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ అంశమై జనసేన తరఫున తీవ్ర స్థాయిలో ఉద్యమాన్ని జరుపుతామని కేతంరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, కాకు మురళి రెడ్డి, శ్రీను ముదిరాజ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మానసికంగా వేదనకు గురి చేస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఆ స్థలాన్ని జనసేన పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ పొన్నాల మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఐదు సంవత్సరాలు క్రితం పూరి పాక వేసుకున్న అన్నామలైను రెవెన్యూ అధికారులు, వైసీపీ నాయకులు ప్రోద్బలంతో తొలగించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇదే పంచాయతీలో కలికిరి ఇండ్లు జాతీయ రహదారి ప్రక్కన వైసీపీ కార్యకర్త ఇల్లు నిర్మించుకునివ్యాపారం చేస్తున్నారన్నారు, ప్రభుత్వ స్మశానం భూమిలో బోరు వేసుకుని అనుభవిస్తున్నారు. స్మశానం స్థలంలోనే పశువుల పాక వేసుకొని పశువులదాన విక్రయిస్తున్నారని, ఇటువంటివి రెవెన్యూ అధికారులకు, వైఎస్ఆర్సిపి నాయకులకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సమన్వయకర్త నాగమణి, శరత్, శివ, అన్నామలై, యుగంధర్, రాజా బాబు, తదితరులు పాల్గొన్నారు.

### సింగపూర్ జనసైనికుల సహకారంతో

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**కర్నూలు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ 50వ జన్మదిన వేడుకలు కర్నూలులో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘనంగా జరిపారు. ఇందులో భాగంగా జనసేన పార్టీ సింగపూర్ ఆధ్వర్యంలో కర్నూలు జాయ్ చిల్డ్రన్ అనాధ ఆశ్రమంలో అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్నూలు, పాణ్యం నియోజకవర్గ బాధ్యులు చింతా సురేష్ బాబు, జనసేన నాయకులు చైతన్య, మౌలాలి, అభిషేక్, మహేష్, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలి

### జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్



విజయవాడ, (జనస్వరం) : కామకోటినగర్ కె ఎస్ ఎన్ బిల్డింగ్ సెంటర్ వద్ద జనసేన పార్టీ 39వ డివిజన్ నాయకులు ఏలూరు సాయి శరత్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పాల్గొని ప్రజలకు వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ విజయవాడ నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ ఏడాది అయినా సరే ప్రజలు కరోనా ముప్పు లేకుండా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ప్రజలు ఆనందంగా గడపాలని వినాయకుని ప్రార్థిస్తున్నామని, జగన్ రెడ్డి ప్రభుత్వంలో హిందువులు పండగ చేసుకునే భాగ్యం కూడా నోచుకోలేదని, హిందూ సాంప్రదాయాలపై ఓ పథకం ప్రకారం దాడి చేస్తున్నారని, హిందూ సమాజం చైతన్యవంతమై జగన్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని, మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ వినాయక చవితి పండుగను చేసుకోవద్దని చెప్ప డం దుర్మార్గమని, ఇటువంటి దేవాదాయ శాఖ మంత్రి ఉండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అని అన్నారు.

**బ్రాహ్మణ వీధిలో..**

కనిపెట్టి లక్ష్మణరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, సింహాచల దేవస్థానం ట్రస్ట్ సభ్యులు దాడి జగన్ దంపతులు, ట్రస్ట్ చైర్మన్ కనిసెట్టి. లక్ష్మణరావు ,ప్రముఖ న్యాయవాది తోత్తడి భరత్ తదితరులు పాల్గొన్నారు. మట్టి వినాయక విగ్రహాలతో పాటుగా గరికను కూడా ఈ సందర్భంగా నిర్వాహకులు పంపిణీ చేశారు.

# వినాయక విగ్రహ ఏర్పాట్లకు అనుమతి ఇవ్వాలి



ఆళ్లగడ్డ జనసేన నాయకులు డిమాండ్

**ఆళ్లగడ్డ, (జనస్వరం) :** వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహ ఏర్పాట్లును నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆళ్లగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య ఆళ్ళగడ్డ ఎమ్మార్వో రమేష్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతినేలా రాష్ట్ర ప్రభుత్వం కరోనా థర్డ్ వేవ్ అంటూ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. వైఎస్ఆర్ వర్ధంతి సభలకు, మద్యం షాపులు, రెస్టారెంట్లు, సినిమా హాళ్లు, ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నటువంటి దేవాలయాలను తెరిచి రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నింపుకుంటున్నపుడు రాని కరోనా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తే వస్తుందా అని ప్రశ్నించారు. విగ్రహాల తయారీలో వ్యాపారులు అప్పులు చేసి విగ్రహాలు తయారు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎన్నో కార్మిక కుటుంబాల పొట్ట కొట్టిందని తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని నిబంధనలతో కూడిన అనుమతులతో విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఆళ్లగడ్డలో టిడిపి, బిజెపి, కాంగ్రెస్, వామపక్షాలు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ మరియు ప్రజా సంఘాలు కలిసి నిరసన కార్యక్రమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసేలా కార్యాచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుర్రప్ప, ఆంజనేయులు, నయమత్ ఖాన్, రాజారామ్, కేశవ, రమేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు పెన్షన్లు మంజూరు చేయాలి

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి



**విజయనగరం, (జనస్వరం) :** అర్హులైన పేదల అందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రీవిన్స్‌లో కలెక్టర్ ఎ.సూర్యకుమారికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యశస్వి మాట్లాడుతూ విజయనగరం మండలం, దుప్పాడ గ్రామంలో కొంతమంది నిరుపేదలను గుర్తించడం జరిగిందని, వారెవ్వరికీ పెన్షన్లు రావట్లేదని, ఇస్తున్న వారికి కూడా కొందరికి పెన్షన్లు ఆపివేశారని వీరందరికీ విచారణ జరిపించి, పెన్షన్లు వచ్చే విధంగా చేయాలని కోరామని, అలాగే కలెక్టరేట్ ముందు సుమారు పదిహేను రోజులనుంచి దీక్ష చేపడుతున్న అర్హులైన దివ్యాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన చేనేత వికాస విభాగ రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్వని, జనసేన నాయకులు రవితేజ, చందు, కిలారి ప్రసాద్, చరణ్, పవన్, శంకర్, దుప్పాడ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రహదారుల విషయంలో

## వైసీపీ ప్రభుత్వానికి కౌంటర్



**రాజంపేట, (జనస్వరం) :** నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో ప్రజల కు వివరణ ఇవ్వాలని రాజంపేట జనసేన నాయ కులు కొట్టే. రాజేష్ వైసీపీ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో రోడ్లు పాడై పోయాయని మా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ లేవనెత్తితే, అవి సరి చూసుకోవలసింది పోయి ప్రతి విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. సిద్ధవటం దగ్గర నుండి వీరబల్లి వరకు ఎక్కడ చూసిన గుంతలే ఉన్నాయి. ఈ గుంతలు కూడా పూడ్చలేరా ? ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పాలి. ఉపాధి లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాల కు, ఇతర దేశాలకు వెళ్ళి పనులు చేసుకుంటున్నారు. టీడీపీలో ఎమ్మెల్యే గా వున్నప్పుడు ఆల్విన్ స్థానంలో ఒక పరిశ్రమకు శంఖుస్థాపన చేశారు. మరి అది ఏమైంది. సొంత మండలంలోనే రోడ్లు చూస్తే అధ్వాన్నంగా ఉన్నాయి. పంచాయతీకి కేంద్రం ఇస్తున్న నిధులు ఏమైనట్టు అని ప్రశ్నించారు. జనసేన మీలాగా రాజకీయం చేయదు. ప్రజల బాగోగులు కోసం వచ్చిన పార్టీ మా జనసేన. పవన్ కళ్యాణ్ గురించి విమర్శించే ముందు ఒక్కసారి మీ మనసాక్షిని ప్రశ్నించుకోండి. ఇప్పటికైన రాజకీయాలు మాని రాజంపేట నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టండి అని, రాజంపేట అభివృద్ధికి జనసేన సహకరిస్తుందని తెలియజేశారు.

## సిరివెళ్ల గ్రామ సమస్యలు పరిష్కరించండి

### ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు డిమాండ్



**ఆళ్లగడ్డ, (జనస్వరం) :** సిరివేళ్ళ మండల జనసేన నాయకులు గ్రామం లోని గతుకులు పడిన రోడ్ల మీద మొక్కలు నాటి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో జనసేన పార్టీ ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన నాయకులు మైలేరి మల్లయ్య మాట్లాడుతూ వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. సిరివేళ్ళ గ్రామంలో వైసీపీ నాయ కులు చేస్తున్న అభివృద్ధిని జనసేన నాయకులు అడ్డుకుంటున్నారని ఆరో పణలు చేశారు. కోడలు పిల్లలని కంటాను అంటే అత్త వద్దని చెప్తుందా మీరు అభివృద్ధి చేస్తే మేము వద్దంటామా, మీరు సిరివేళ్ళ గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల మీద బహిరంగ చర్చకు జనసేన పార్టీ సిద్ధం మీరు సిద్ధమా! కొన్ని సంవత్సరాలుగా సిరివెళ్ల గ్రామ సమస్యల మీద జనసేన నాయకులు పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వ పంచాయితీ సెక్రటరీ సుబ్బారాయుడు దృష్టికి తీసుకెళ్లిన కూడా వైసీపీ నాయకులు చెపితేనే మీ సమస్యను పరిష్కరించుతామని చెప్తున్నా ఇలాంటి పరిస్థితులు మళ్ళీ పునరావృతం అయితే పెద్ద సంఖ్యలో గ్రామ సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. విష జ్వరంతో చనిపోయిన బాలుడి మరణాన్ని డబ్బుతో వెల కట్టిన వైసీపీ నాయకులు తిరిగి ఆ తల్లికి కొడుకును తేగలరా? ఆ తల్లి గుండె కోత తీర్చగలరా? అని సూటిగా ప్రశ్నించారు. డ్రైనేజి సమస్యలని తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కరం దిశగా ప్రభుత్వం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పసుల నరేంద్ర యాదవ్, బావికాడి గురప్ప, అడవాల రాజేష్, ముడిమేల అంజి, రాజారామ్, జమాల్ భాష, విశ్వనాథ్, ఆంజనేయులు, నర్సింహారావు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత



**కొవ్వూరు, (జనస్వరం) :** గౌరవనీయులైన జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్ట, గజ్జరం, పెద్దేవం గ్రామం జనసేన నాయకులు పోతుల దుర్గా ప్రసాద్ (వార్డ్ మెంబెర్), అవుడు సీతారాం, కొనగాలా వెంకట సురేష్ ఆధ్వర్యంలో గొల్లగూడెంలో గల భారతి వికలాంగుల సేవా సమితికి 500 కేజీలు బియ్యం, ఒక వారానికి సరిపడ కూరగాయలు, 4 సీలింగ్ ఫ్యాన్లు ఇవ్వటం జరిగింది. వారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు ఫ్లెక్సీలకు పెట్టే డబ్బులు ఇలా పేదలకు, వికలాంగులకు సేవ చేయమని చెప్పటం ద్వారా మేము భారతి వికలాంగుల సేవా సమితికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుగుడుమెట్ట గ్రామ పంచాయితీ వార్డ్ మెంబర్ దుర్గా ప్రసాద్, సీతారాం, వెంకట సురేష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు. 15

## రహదారుల మరమ్మతులను చేపట్టాలి

### జనసేన పార్టీ డిమాండ్



**డోన్, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కర్నూలు జిల్లా, డోన్ నియోజకవర్గం జనసేన నాయకులు బేతంచెర్ల మండలం నుండి మద్దికుంట గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారిని సందర్శించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్రమహిళ సాధికారత ఛైర్మెన్ రేఖా గౌడ్ మాట్లాడుతూ పబ్లిసిటీ కోసం కోట్లు కుమ్మరించే ఈ రాష్ట్ర ప్రభుత్వము రహదారులను మాత్రం పట్టించు కోవడంలేదని, అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రచారాలు చేసుకుంటున్నారని విమర్శించారు. బేతంచెర్ల మండలం నుండి మద్దికుంట గ్రామానికి రహదారిపై రోజుకు వేలల్లో వాహనదారులు ప్రయాణం చేస్తారని ఇలాంటి రహదారి మరమ్మతులు చేయకుండా వదిలేయడం ఏమాత్రం సమంజసం కాదని, ఇప్పటికైనా ప్రభుత్వము మొద్దునిద్ర వీడి రహదారుల మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి 07.07.2021 తేదీన శంకుస్థాపన చేసినా అధికారులు ఇప్పటివరకు పనులను ప్రారంభం చేయకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర మహిళ సాధికారత ఛైర్మెన్ రేఖా గౌడ్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజారోగ్యం - ప్రభుత్వ బాధ్యత"లో ప్రకాశం జిల్లా జనసేన నాయకులు



**ప్రకాశం, (జనస్వరం) :** జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆదేశాల మేరకు 10వ డివిజన్ రాణమ్మ కాలనీలో "ప్రజారోగ్యం – ప్రభుత్వ బాధ్యత" అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఒకవైపు కరోనా, మరోవైపు దోమల దాడి ఎక్కువగా ఉంటే కనీసం ఈ కాలనీలో పారిశుధ్యం అగమ్యగోచరంగా ఉంది. కనీసం రోడ్లు, కాలువలు కూడా లేకపోవడం చాలా బాధకరం. వర్షాలు ఎక్కువగా పడితే కాలనీలో ప్రజలు నివశించే పరిస్థితి లేదు. ఇక్కడి ప్రజలు ఎన్నో సార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకోని వెళ్ళిన ఫలితం లేదన్నారు. గతంలో ఈ కాలనీలో వీధి దీపాలు లేనప్పుడు "జనసేన పార్టీ" ఆధ్వర్యంలో సొంత నిధులతో విద్యుత్ లైన్ వేయించడం జరిగింది. ఇక్కడి ప్రజలకు సంబంధించిన వరకు ప్రభుత్వం నుండి రావలసిన ఏ విధమైన సంక్షేమ పథకాలు వీరికి రాకపోవడం చాలా విచారకరం. కనీసం వీరికి ప్రభుత్వం వాలంటీర్ ను కుడా కేటాయించ లేకపోవడం అత్యంత దారుణమైన పరిస్థితి. దోమల తీవ్రతను తగ్గించేందుకు జనసేన పార్టీ నాయకులు ఇక్కడ ప్రజలకు కరోనా, డెంగ్యూ, మలేరియా గురించి అవగాహన కల్పించి, తదుపరి కాలనీలో బ్లీచింగ్ చల్లి పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాన్ని రాణమ్మ కాలనీలో చేయాలని నిర్ణయించిన జనసేన జిల్లా అధ్యక్షుడు శ్రీ షేక్ రియాజ్ గారికి కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బందారు సురేష్, ఈదుపల్లి గిరి, పోకలనరేంద్ర, సీహెచ్. సుధాకర్, శంకర్, టంగుటూరి శ్రీను, శివప్రసాద్, శివ వీరమహిళలు, ప్రమీల, కోమలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల భారాన్ని వెంటనే తగ్గించాలి

### బనగానపల్లె జనసేన నాయకులు



**బనగానపల్లె, (జనస్వరం) :** ట్రూ అప్ చార్జీల పేరుతో పెంచిన కరెంటు ఛార్జీలను వెంటనే తగ్గించాలని బనగానపల్లె జనసేన పార్టీ నాయకులు భాస్కర్ అన్నారు. బుధవారం బనగానపల్లె పట్టణంలో విలేకర్ల సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ సీఎం జగన్ రెడ్డి, తాము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పి, ప్రజలపై భారం మోపమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంట్ ఛార్జీలు తగ్గించకపోగా, కొత్తగా ట్రూ అప్ ఛార్జీల పేరుతో యూనిట్ కు 1 రూపాయి 23 పైసల భారాన్ని నష్టాల పేరుతో, సర్దుబాటు పేరుతో వేల కోట్ల రూపాయలు ప్రజలపై మోపడం సమంజసం కాదన్నారు. కరోనాతో పనులు లేక ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలు ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలపై, ఇప్పుడు కొత్తగా ట్రూ అప్ పేరుతో కరెంటు ఛార్జీలను పెట్టడం వలన సామాన్య ప్రజలు ఇంకా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, దీనిపై తక్షణం ప్రభుత్వం స్పందించి వచ్చే నెల నుంచి ట్రూ అప్ ఛార్జీలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శివరామిరెడ్డి, సుబ్బయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ షాక్ తగిలి గాయపడిన

## జనసేన కార్యకర్తకు చెక్కు అందజేత



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** ఎమ్మిగనూరు పట్టణంలోని మిలటరీ కాలనికి చెందిన జనసైనికుడు సురేష్ వృత్తి రీత్యా కేబుల్ ఆపరేటర్ గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు కొన్ని నెలల క్రితం విద్యుత్ షాక్ కు గురై తీవ్రంగా గాయపడ్డారు. జనసేనపార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఉన్నందున ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రేఖగౌడ్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పార్టీ ద్వారా నేరుగా బాధితునికి 50 వేల రూపాయలు చెక్కు అందేలా కృషిచేశారు. ఎమ్మిగనూరు జనసేనపార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ నాయకులు ఆదోని నియోజకవర్గ ఇంఛార్జ్ నాయకర్ మల్లప్ప, కర్నూలు జనసేన నాయకులు ఆర్షద్, పవన్ కుమార్, అరిగేళ్ల నాగేష్, పత్తికొండ నాయకులు రాజశేఖర్, కోడుమూరు నాయకులు వెంకట్ చేతుల మీదుగా 50 వేల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల సంక్షేమం కోసం ప్రాణనష్టం జరిగితే కుటుంబానికి 5 లక్షల ఇన్సూరెన్స్ కల్పించి, ప్రమాదవశాత్తు గాయపడిన వారికి 50 వేలు అందించే ఏకైక పార్టీ జనసేనపార్టీ అని కొనియాడారు. మెగా అభిమాన కుటుంబానికి వీరాభిమాని అయిన అభిమాన సంఘాల పిలుపు అందుకొని సురేష్ 8 సార్లు రక్తదానం చేశారని వారికి మెగా అభిమాన సంఘం నుంచి సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. సురేష్ మాట్లాడుతూ ఆపద సమయంలో వైద్యం అందించే దగ్గర సరైన వైద్యం అందించుటకు ఇంఛార్జ్ రేఖగౌడ్ సహకారం మరవలేనిదని గుర్తుచేశారు. గాయాలపాలై హాస్పిటల్‌లో లక్షలు ఖర్చు చేసుకున్న ఎవరు అదుకోలేదని తను నమ్మి ప్రేమించిన అభిమానమే మొదటిసారి పరామర్శించి 50 వేలు  రూపాయులు చెక్కు అందేలా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు, చేనేత రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, రేణు వర్మ, మీడియా ఇంఛార్జ్ గానిగ బాషా, మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, వీరా మహిళ పద్మావతి, మండల నాయకులు ఖాసీం సాహెబ్, వెంకటేష్, షబ్బీర్, ఎల్లప్ప తదితురులు పాల్గొన్నారు.

# హాజీరాకు న్యాయం చేయని దిశ చట్టం ఎందుకు?

### జనసేనపార్టీ మహిళ రాష్ట్ర సాధికారిక ఛైర్మెన్ రేఖాగౌడ్

కర్నూలు జిల్లా, (జనస్వరం) : గోనెగండ్ల మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామానికి చెందిన హాజీరాపై హత్యాచారం జరిగి సంవత్సరం పూర్తి అయిన బాధిత కుటుంబానికి ఇంత వరకు న్యాయం జరగని దిశ చట్టం ఎందుకని మహిళ రాష్ట్ర సాధికారిక ఛైర్మెన్ రేఖాగౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా పరిధిలోని ఆదోని, కోడుమూరు, పత్తికొండ, కర్నూలు జనసేనపార్టీ నాయకులతో కలిసి హాజీరా కుటుంబాన్ని పరామర్శించారు. ఆదోని నియోజకవర్గ ఇంఛార్జ్ నాయకర్ మల్లప్ప మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ చెప్పినట్లు ఉన్నవాడికి ఒక న్యాయం లేని వాడికి ఒక న్యాయం అనే సూత్రం హాజీరా కేసులో స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. పేదలకు సరైన న్యాయం జరిగినపుడే వ్యవస్థల మీద ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. ఇన్ని నెలలు కావస్తున్నా నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు. బాధితులు చేస్తున్న న్యాయ పోరాటంలో జనసేన పార్టీ న్యాయం జరిగేవరకు అండగా నిలుస్తుందని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఇలాంటి సంఘటనలు



పునరావృతం కాకుండా ఉండాలంటే అఘాయిత్యానికి పాల్పడిన వారికి వెంటనే కఠినంగా శిక్షలు పడేలా చట్టాలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కర్నూలు ఆర్షద్, పవన్ కుమార్, అరిగేళ్ల నాగేష్ పత్తికొండ, రాజశేఖర్, రేణు వర్మ కోడుమూరు, వెంకట్, చేనేత రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, ఎమ్మిగనూరు మీడియా ఇంఛార్జ్ గానిగ బాషా, షబ్బీర్, గోనెగండ్ల మండల ప్రచార కార్యదర్శి రాహుల్ సాగర్, ఖాసీం సాహెబ్, షఫీ తదితురులు పాల్గొన్నారు.

## నిర్వహణ లోపంతో ప్రజా ఆస్తులు దుర్వినియోగం

### నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్



**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మను క్రాంత్ సూచనలతో నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయాన్ని సందర్శించిన జనసేన నాయకులు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల మాట్లాడుతూ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్తను తరలించే వాహనాలు దాదాపు 54 పని చేస్తున్నాయి. మరో 125 కొత్తవి కావాలని, వాటిని కొనుగోలు చేయాలని కమిషనర్ ప్రకటించడం జరిగింది. కానీ మున్సిపల్ కార్యాలయం దగ్గర దాదాపు 50 నుండి 60 వాహనాలు రెండు, మూడు సంవత్సరాల లోపల కొన్న వాహనాలు శిథిలావస్థకు చేరాయి. ఇవన్నీ బ్యాటరీ వాహనాలు అవ్వడం ఇంకో విశేషం. బ్యాటరీ వెహికల్స్ వాడడం వల్ల పర్యావరణానికి నష్టం కలగదు అని చెప్పి ఎక్కువమంది బ్యాటరీ వెహికల్స్ వాడడం జరుగుతుంది. కానీ మన నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాత్రం కొద్దిపాటి నిర్వహణ చేస్తే బాగుపడే రూ.కోట్ల విలువైన వాహనాలు, యంత్రాలు తుప్పుపడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నిర్వహణ లోపంతో చాలా వరకు వాహనాలు మూలకు చేరాయి. వాటికి మరమ్మతులు చేయించకుండా అధికారులు కొత్త వాహనాల కొనుగోలుపై మోజు పెంచుకున్నారు. ఫలితంగా పాత వాహనాలు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. కొత్త వాహనాలను కొని ప్రజలపై ఆర్థికభారం మోపుతున్నారు. పన్నురూపంలో ముక్కుపిండి ప్రజల నుండి వసూలు చేసిన నిధులు తిరిగి ప్రజాభివృద్ధికి ఉపయోగపడాల్సిందిపోయి అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో ఇలా మరుగునపడుతున్నాయి. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న మన రాష్ట్రంలో ఖర్చులు ఎంత తగ్గించుకుంటే అంత మనకే మంచిదని,పాత వాహనాల మరమ్మతులులకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, జనసేన యువజన విభాగ సభ్యులు బాలాజీ, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ



**గుంటూరు, (జనస్వరం) :** జనసేనపార్టీ భగత్ సింగ్ విద్యార్థి విభాగం, జనసేన ఆల్ టీం ఆధ్వర్యంలో పార్టీ సిద్ధాంతాలలో ఒకటి అయిన "పర్యావరణన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం" ఆధారంగా వినాయక చవితి సందర్భంగా మట్టి ప్రతిమలను పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగ నాయ కులు షరీఫ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని పొన్నూరు నియో జకవర్గం, చేబ్రోలు మండలం కొత్తపేట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపి, విజయ్, బబ్లు, జెఎస్పీ అల్ నియోజకవర్గం టీం, జనసేన పార్టీ విద్యార్థి విభాగ టీం, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పర్యావరణన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం



**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ భగత్ సింగ్ విద్యార్థి విభా గం, జనసేన ఆల్ టీం ఆధ్వర్యంలో పార్టీ సిద్ధాంతాలలో ఒకటి అయిన "పర్యావరణన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం" ఆధారంగా వినాయక చవితి సందర్భంగా మట్టి ప్రతిమలను పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం, ఫోరం జనసేన యువత నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయనగరం జిల్లా పోరం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెఎస్పీ అల్ నియోజకవర్గం టీం, జనసేన పార్టీ విద్యార్థి విభాగ టీం, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# జనసేనలోకి భారీగా చేరికలు



**అమలాపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతలు నచ్చి అమలాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో మండలంలోని అల్లవరం మండలం, రెల్లుగడ్డ గ్రామానికి చెందిన 25 దళిత కుటుంబాల ప్రజలు జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. వారందరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శెట్టిబత్తుల రాజబాబుని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్దాంతలు నచ్చి జనసేన పార్టీలోకి చేరడం మంచి శుభపరిణామమన్నారు. వైసిపి ప్రభుత్వముపై రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారన్నారు.

రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ఆశయాలు, సిద్దాంతల ను ప్రజల్లోకి తీసుకెళ్లి పవన్ కళ్యాణ్‌ని ముఖ్య మంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పని చేయా లని ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

### అధికార పార్టీ నాయకుల కార్యక్రమాలకు లేని

# కోవిడ్ నిబంధనలు జనసేన నాయకులకు వర్తిస్తుందా..?

### నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల

**నెల్లూరు, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ లోని రోడ్ల అధ్వాన పరిస్థితులను ప్రజలకు తెలియజేస్తూ, శాంతియుతంగా నిరసన తెలిపిన నెల్లూరు జనసేన నాయకుల మీద ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మను క్రాంత్ సూచనలతో జనసేన నెల్లూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చదలవాడ రాజేష్‌తో కలిసి నవాబు పేట స్టేషన్‌కి వెళ్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌తో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల మాట్లాడుతూ ప్రజల కోసం ఏ చిన్న కార్యక్రమం తలపెట్టినా, వారి మీద కోవిడ్ నిబంధనలు ఉల్లంఘనలు అని అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఇటీవల జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు పూర్తిగా దెబ్బ తిన్న రోడ్లును వెంటనే ప్రభుత్వం మరమ్మతులు చేయించాలని శాంతియుతంగా నిరసన తెలిపిన మాపై అక్రమ కేసులు బనాయించారు. అధికార పార్టీ రాజకీయ సభలు, జయంతులు, వర్ధంతులకు అడ్డంకులేమీ లేవు. మేము ప్రజా సమస్యలపై శాంతియుతంగా పోరాడితే మాత్రం కోవిడ్ పేరుతో కేసులా? ఈ నిరసనలో స్వయంగా అక్కడ ఉన్న స్థానికులు



స్వతహాగా వాళ్ళ సమస్యలపై మాట్లాడటానికి వచ్చారన్నారు. అలాగే జనసేన నెల్లూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చదలవాడ రాజేష్ గారు మాట్లాడుతూ ప్రజల కోసం పోరాటం చేస్తున్న జనసైనికులపై అక్రమ కేసులు పెడుతుంటే చూస్తూ ఊరుకోనని, ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు వాళ్ళతో తోడుగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు చదలవాడ రాజేష్, నెల్లూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు సుధీర్ బద్దిపూడి, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలకు మాత్రమే నిబంధనలు ఎందుకు..?

### ప్రకాశం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్



**ఒంగోలు, (జనస్వరం) :** వినాయక చవితి పర్వదిన వేడుకలపై వైసీపీ ప్రభుత్వం విధించిన నిబంధనలు భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉన్నాయని ప్రకాశం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆరోపించారు. ఇళ్లకే పరిమితం చేసుకోవాలని చెబుతూ, ఇందుకు కోవిడ్ నిబంధనలను కారణంగా చూపిస్తున్నారు. కోవిడ్ ప్రోటోకాల్‌ను నూటికి నూరు శాతం అమలు చేసిన పక్షంలో ఇలాంటి ఉత్తర్వులు ఇస్తే ఎవరైనా ఒప్పుకొంటారు. వైసీపీ వాళ్ళు తమ నేతల పుట్టినరోజు వేడుకలను నడివీధుల్లో చేసుకొని నిబంధనలు ఉల్లంఘిం చలేదా? ఊరు పేరు లేని పదవి తెచ్చుకొన్నవాళ్లకి ఊరేగింపులు తీసి స్వాగతాలు పలికినప్పుడు కోవిడ్ ప్రబలలేదా..? వర్ధంతులకు గుంపులు గుంపులుగా వెళ్ళి దండలు వేయలేదా? ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇడుపులపాయలో సమాధి దగ్గర ఏమైనా సోషల్ డిస్టెన్స్ పాటించారా? మాస్క్ కూడా పెట్టుకొని ముఖ్యమంత్రి ఆయన. అలాంటి సీఎం నేతృ త్వంలోని ప్రభుత్వం వినాయక చవితిని నిలుపుదల చేసేందుకు కోవిడ్ ప్రోటోకాల్‌ను చెప్పడం విచిత్రంగా ఉంది. వినాయక చవితి నవరాత్రు లను చలువ పందిళ్ళు వేసి నిర్వహించుకోవడం ద్వారా సమాజంలో ఐకమత్యం పెరుగుతుంది. సోదర భావం ఏర్పడుతుందనే వాస్తవాన్ని చరిత్ర చెబుతోంది. తెలియని ఈ పాలకులు ఒకసారి స్వాతంత్ర్య సమ రయోధుడు బాల గంగాధర్ తిలక్ చరిత్ర చదివితే మంచిదని రియాజ్ అభిప్రాయపడ్డారు. వినాయకచవితి వేడుకలను అడ్డుకోవడానికి ప్రభు త్వం చెబుతున్న కారణాలు సహేతుకంగా లేవు. ప్రజలు మాస్క్ పెట్టు కొని, సోషల్ డిస్టెన్స్ పాటిస్తూ, శానిటైజర్ రాసుకొని పూజలు చేసుకో వచ్చని అనుమతులు ఇస్తే భక్తులకు ఒక వెసులుబాటు ఉంటుంది. అపార్ట్మెంట్స్‌లో కూడా చేసుకోరాదు అని చెప్పడం ద్వారా లౌకిక స్ఫూర్తిని వైసీపీ ప్రభుత్వం దెబ్బ తీసింది. ఈ విషయంలో వైసీపీ ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు.

### అధికార పార్టీ వాళ్ళ ఊరేగింపులకు లేని నిబంధనలు వినాయక చవితి వేడుకలకు ఎందుకు..?

### పిడుగురాళ్ల పట్టణ జనసేన నాయకులు



**పిడుగురాళ్ల పట్టణం, (జనస్వరం) :** పిడుగురాళ్ల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవాల గురించి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి మండపాలకు కరోనా సాకుగా చూపించి అనుమతులు నిరాకరించడాన్ని తప్పు బట్టారు. మందు షాపులు వద్ద, రెస్టారెంట్లు వద్ద, సినిమా థియేటర్ల వద్ద, అధికార పార్టీ నాయకుల సభల్లో ర్యాలీల్లో వందల మంది ఉన్న రాని కరోన వినాయక మండపాల వద్ద మాత్రమే వస్తుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గుంటూరులో వినాయకుని విగ్రహాలని మున్సిపాలిటీ ట్రక్కులో తీసుకెళ్లడం హిందువుల భక్తి విశ్వాసాలు, వారి మనోభావాలు ఈ వైసిపి ప్రభుత్వంలో మంట కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు ఇచ్చినట్లుగానే కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి మండపాలకు వెంటనే అనుమతులు ఇవ్వాలని, ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తమ యొక్క నిర్ణయాన్ని మార్చుకుని వినాయక చవితి వేడుకలకు అనుమతులు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కామిశెట్టి రమేష్, దూదేకుల కాసిం సైదా, పెదకొలిమి కిరణ్ కుమార్, దూదేకుల శ్రీను, షేక్ మదీనా, షేక్ గఫూర్, తుమ్మలపూడి వెంకటకృష్ణ, భయ్యావరపు రమేష్, కామిశెట్టి అశోక్, కొమ్మిశెట్టి సతీష్, తోట అంజి, యతిరాజుల కొండ, అడపా వెంకట్ పాల్గొన్నారు.

## కరెంట్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి

### ఏఈకి వినతిపత్రం అందించిన జనసేన నాయకులు



**శ్రీశైలం, (జనస్వరం) :** కర్నూలు జిల్లా, శ్రీశైలం నియోజకవర్గం, వెలుగోడు మండలంలో సీఎం జగన్ తాము అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని, ప్రజలపై భారం మోపమని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత కరెంటు ఛార్జీలు తగ్గించకపోగా కొత్తగా ట్రూ అప్ ఛార్జీల పేరుతో యూనిట్ కు 1 రూపాయ 23 పైసల భారాన్ని నష్టాల పేరుతో, సర్దుబాటు పేరుతో వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై మోపడం సమంజసం కాదని, కరోనాతో పనులు లేక ఇబ్బందులు పడిన సామాన్య ప్రజలు ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇప్పుడు ట్రూ అప్ పేరుతో కరెంట్ ఛార్జీలను పెంచడం వలన సామాన్య ప్రజలు ఇంకా ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని, దీనిపై తక్షణం ప్రభుత్వం స్పందించి వచ్చే నెల నుండి ట్రూ అప్ ఛార్జీలను తీసివేయాలని వెలుగోడు ఏఈకి కరెంట్ ఆఫీస్ నందు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎస్. శాలు బాషా, రవి తేజ, పవన్, షాహిద్, బీజేపీ నాయకులు జయ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం పై దాడి బాధాకరం

### జనసేన నాయకులు హరీష్ కుమార్ శ్రీకాంత్



**శ్రీకాకుళం, (జనస్వరం) :** పలాస కాశీబుగ్గ బస్సు స్టాండ్ దగ్గర వున్నాడా..? బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం పై గుర్తు తెలియని దుండగులు దాడి చేయటంతో జనసేన నాయకులూ హరీష్ కుమార్ శ్రీకాంత్ సందర్శించి తన బాధను వ్యక్తపరిచారు. దేశ అత్యున్నత వ్యక్తులలో ఒకరైనాడా..? బాబు జగ్జీవన్ రామ్ దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషి గొప్పదని, దేశ ఉప ప్రధానిగా, లోక్ సభ ప్రతిపక్ష నేతగా, దేశ రక్షణ శాఖా మంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలు మరపురానివని, అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహం మీద దాడి జరగడం బాధాకరమని, పోలీసు శాఖ వారు తాగుబోతులు, పిచ్చివాళ్లు ఈ చర్యకు పాల్పడ్డారని చెప్పకుండా నిజాయితీగా దర్యాప్తు జరిపి దోషులను శిక్షించాలని కోరారు. ఈ విగ్రహానికి ప్రభుత్వం పునర్మించాలని లేని పక్షంలో మేమే మా సొంత నిధులుతో నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు గిరీష్, ఉదయ్, దీనాపాత్రో, ఉదయ్, చరణ్ తదితురులు పాల్గొన్నారు.

### చీడికాడ ఘనంగా వినాయక చవితి వేడుకలు

### జనసేన ప్రస్థానం గురించి పుస్తకం విడుదల




**చీడికాడ, (జనస్వరం) :** వినాయక చవితి సందర్భంగా, నేడు చీడికాడలో గల మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజలందరికి శుభం కలగాలని వినాయకుని పూజా

మిగతా 6లో...

# మట్టిగణపతినే పూజించాలి, పర్యావరణాన్ని పరిరక్షించాలి

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి

**విజయనగరం, (జనస్వరం) :** జనసేన ఝాన్సీ వీరమహిళ, జనసేన చేనేత వికాస విభాగ రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్వని స్థానిక 33వ డివిజన్, బాలాజీ నగర్, శ్రీనివాస జూనియర్ కళాశాల వద్ద మూడువందల వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరూ నడుంబిగించాలని, అందుకే ప్రజలందరూ మట్టిగణపతినే పూజించాలని పిలుపినిస్తూ, మన తెలుగువారు మొట్టమొదట జరుపుకొనే వినాయక చవితి పండుగను నిషేధంచడం, విగ్రహా విక్రయాలను అడ్డుకోవడం చరిత్రలోనే ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నామని, రాజశేఖర్ రెడ్డి వర్ధంతి జరుపుకోడానికి వైస్సార్సీపీ ప్రభుత్వానికి కోవిడ్ నిబంధనలు లేవుగాని, హిందువులు అందరూ పూజించే గణపతి పూజలకు, దానిపై ఆధారపడే కళాకారులకు ఆంక్షలు పెట్టడం విడ్డూరంగా ఉందని, ఆఖరికి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో సహా రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో హైకోర్టు జోక్యం చేసుకుని పండుగకు విఘ్నాలు తొలగడం ఆనందదాయకమని, ప్రజలంతా కోవిడ్ నిబంధనలతో పండుగను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకురాలు, జనసేన చేనేత వికాస విభాగ రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్వని మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాల్లో ముఖ్యమైన సిద్ధాంతం పర్యావరణ పరిరక్షణ అని, దానిలో భాగంగానే మట్టి వినాయక ప్రతిమలను పంచిపెట్టామని, ఈ విధంగా పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఝాన్సీ వీరమహిళల పద్మశ్రీ



దాస్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, త్యాడ రామకృష్ణారావు (బాలు), బుర్లీ విజయ్, కె.ఎస్.ఆర్.కుమార్, మజ్జి శివశంకర్, జనసేన మైనార్టీ నాయకులు హుస్సేన్ ఖాన్, చెల్లూరి ముత్యాల నాయుడు, రవిరాజ్ చౌదరి, రఘు, కిలారి ప్రసాద్, రవితేజ, లోక్ నాధ్, సాయి కిరణ్, తేజ, జగదీష్, పిడుగు సతీష్, ఏంటి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా జీ.ఎస్.టీ బిల్లులను వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### అధికారులకు వినతిపత్రాన్ని అందించిన నెల్లూరు జనసేన నాయకులు

**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ పిలుపుతో ఇతరుల జి.ఎస్.టితో ఫేక్ బిల్లులు వేస్తున్న వారి గురించి నెల్లూరు మైనింగ్ ఏ.డి.కి ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి, దేశమంతటా ఒకే పన్ను విధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ జి.ఎస్.టి.ని అందుబాటులోకి తెచ్చారు. నెల్లూరులో కొంతమంది మైనింగ్ శాఖ అధికారులు అధికార పార్టీ నాయకులతో చేతులు కలిపి జి.ఎస్.టి. విధానంలో ఉన్న లోపాలను గమనించి తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మైనింగ్ నిర్వహించే బకాసురులు నెల్లూరు నగరంలోని ఓ ప్రముఖ షాప్ జి.ఎస్.టిని తమ మైనింగ్ పనులకు వాడుకుంటున్నారు. ఈ విషయం గమనించిన షాపు యజమాని మైనింగ్ అధికారులకు ఎన్ని సార్లు రిపోర్ట్ చేసినా పట్టించుకోవడంలేదు. ఇది అధికారుల నిర్లక్ష్యం వల్ల జరుగుతుందా లేక కావాలనే చేస్తున్నారా అనే విషయం తెలియాల్సివుంది. ఒక సామాన్యుడి జి.ఎస్.టి నెంబర్ ని అతనికి తెలీకుండా మైనింగ్ బకాసురులు



ఫేక్ బిల్లులు కొట్టడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోకపోవడానికి గల కారణం, ఇందులో అధికార పార్టీకి సంబంధించిన బడానాయకులు ఉన్నారని సమాచారం. దీని గురించి పై స్థాయిలో అధికారులు కలగజేసుకుని అందుకు బాధ్యులైన వాళ్ళ మైనింగ్ లైసెన్స్ రద్దు చేయాలని, అధికారులను వెంటనే తమ విధుల నుండి తప్పించి, వాళ్లకి తగిన శిక్ష వేయాలని ఆ షాపు యజమాని కోరుతున్నాడు. లేని పరిస్థితుల్లో ఇందులో ఉన్న ప్రతీ ఒక్కరిని వదిలేది లేదు అని, న్యాయ పోరటానికైనా సిద్ధం అని అన్నాడు. ఆయనకి అండగా జనసేన పార్టీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర నాయకులు సుజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మున్వర్ బాషా, నాయకులు వరకుమార్, వర, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీడికాడ ఘనంగా వినాయక చవితి వేడుకలు

**(ఐదో పేజీ తరువాయి)** కార్యక్రమం నిర్వహించామని జనసేన నాయకులు తెలిపారు. ఆ సందర్భంగా బోయిదాపు కిరణ్ మాట్లాడుతూ, ఈ సంవత్సరంలో కరోనా మహమ్మారీ లాంటి విఘ్నాలన్ని తొలగి నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ వినాయకుని వేడుకున్నామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, కరోనా వంటి మహమ్మారుల నుంచి ప్రజలందరినీ ఆ ఓంకార స్వరూపుడు కాపాడాలని, అందరికీ ఆరోగ్యంతో కూడిన సుఖశాంతులు ప్రసాదించాలని.. సత్పరిపాలన అందించవలసిన ప్రభుత్వాధినేతలు కక్షపూరిత, వ్యర్థ పాలన వైపు పోకుండా సద్బుద్ధి ప్రసాదించాలని ఆ గణనాధుని మా మాడుగుల జనసేన పార్టీ తరపున ప్రార్ధిస్తున్నామని తెలిపారు. తదుపరి జనస్వరం న్యూస్ వారు అందించిన "2019 ఎన్నికల తరువాత జనంలోకి జనసేన ప్రస్థానం" పుస్తకావిష్కరణ జరిగింది. ఈ పుస్తకం ద్వారా పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన సిద్ధాంతాలు, 2019 ఎన్నికల ఘోర పరాభావం తరువాత ప్రధాన ప్రతిపక్ష పోషించే స్థాయిలో పార్టీ ఎదిగిన తీరుని ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేశామని.. ఈ పుస్తకాన్ని ప్రజలలోకి తీసుకోని వెళ్లాలని జనసైనికులను కోరారు. ఈ కార్యక్రమంలో బైలపూడి ఉప సర్పంచ్ గుమ్మడి సంతోష్, జివి.మూర్తి, గుమ్మడి శ్రీరామ్, నాయుడు, నవీన్, శ్రీనాదు విజయ్, జనసైనికులు పాల్గొన్నారు.


జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www.janaswaram.com

### పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl


## జనసేన పార్టీలోకి భారీగా చేరికలు



**నర్సీపట్నం, (జనస్వరం) :** నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం సి.హెచ్ నాగపురం గ్రామంలో వైసిపి, టిడిపి పార్టీల నుండి దాదాపుగా 100 మంది కార్యకర్తలు నర్సీపట్నం నియోజకవర్గ ఇంఛార్జ్ రాజనా వీర సూర్యచంద్ర సమక్షంలో సి.హెచ్ నాగపురం వైసీపీ నాయకుడు శివతో సహా పలువురు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ నియంతృత్వ పోకడలు ఉన్నటువంటి వైసిపి పార్టీని భవిష్యత్తుపై ఆలోచన లేకుండా విచ్చలవిడిగా ప్రజాధనం దుర్వినియోగంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, మాకు సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా జరగాలని ఉపాధి కల్పనతో కూడిన సమాజ శ్రేయస్సు కోసం జనసేన పార్టీలో సిద్ధాంతాలు నచ్చి చేరడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజనా వీర సూర్యచంద్ర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్దాంతలు నచ్చి జనసేన పార్టీలోకి చేరడం మంచి శుభపరిణామన్నారు. వైసిపి ప్రభుత్వముపై రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతలును ప్రజల్లోకి తీసుకెళ్లి పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. అలాగే రాబోయే ఎన్నికలలో నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన జెండా ఎగిరే విధంగా గ్రామాలలో పార్టీని బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు జనసేన అభిమానులు తదితురులు పాల్గొన్నారు.